ఐదు రోజులు..
రూ.11.25 కోట్లు
ఇప్పటి వరకు 481 హుండీల లెక్కింపు

వరంగల్, మార్చి 4 : మేడారం జాతర హుండీల లెక్కింపు ఐదో రోజుకు చేరింది. ఆదాయం రూ.11కోట్లు దాటింది. 481 హుండీలను లెక్కించగా రూ. 11,25,70,000 ఆదాయం వచ్చింది. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జాతర సమయంలో 518 హుండీలను ఏర్పాటు చేశారు. తిరుగువారం హుండీలు మరో 22 వచ్చాయి. దీంతో హుండీల సంఖ్య 540కి చేరింది. ఈ క్రమంలో ఇంకా 59 హుండీలను లెక్కించాల్సి ఉంది. సోమవారం రూ.93.67లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు, అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, మేడారం జాతర ఈవో రాజేంద్రం, మేడారం జాతర పూజారులు పాల్గొన్నారు.

పరీక్షకు 740 మంది గైర్హాజరు

హనుమకొండ సిటీ, మార్చి 4 : ఇంటర్మీడియట్ ఫస్టియర్ మ్యాథ్స్, బాటనీ పరీక్షకు హనుమకొండ జిల్లాలో సోమవారం 740 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్ తెలిపారు. 21,162 మంది విద్యార్థులకు జనరల్‌లో 654 మంది, ఒకేషనల్ కోర్సుల్లో 86 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

వరంగల్ జిల్లాలో 370 మంది..

గిర్మాజీపేట : వరంగల్ జిల్లాలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్లో 370 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో కాక మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ కళాశాల, రాయపర్తి టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీని తనిఖీ చేసినట్లు వెల్లడించారు.

32 పోస్టులకు 2234 దరఖాస్తులు

గిర్మాజీపేట, మార్చి 4 : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న 32 పోస్టులకు 2234 దరఖాస్తులు వచ్చినట్లు డీఎంహెచ్‌వో వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్‌నర్సులు(ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టులకు 223, ఎంఎల్‌హెచ్‌పీ ఎంబీబీఎస్ 29, ఎంఎల్‌హెచ్‌పీ బీఏఎంఎస్ 87, పీసీ ఫిజిషియన్ 2, ఆర్‌బీఎస్‌కే, ఎంవో(ఎఫ్‌టీ), పీసీ ఫిజిషియన్(ఎంబీబీఎస్)కు కలిపి 17, ఎపిడిమాలజిస్ట్ 15, ఫార్మసిస్ట్ 190, డీఈవో కమ్ ఏసీ 64, టీబీ హెచ్‌వీ 34, సపోర్టింగ్ స్టాఫ్ 53, డీఐఈసీ, ఎన్‌సీడీ, ఆర్‌సీహెచ్ స్టాఫ్‌నర్సు పోస్టులకు 1520 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. వీటిని స్క్రూటినీ చేసి మెరిట్ ఆఫ్ ఆర్వోఆర్ ప్రకారం నియమిస్తామని తెలిపారు.

'ప్రజాపాలన' కేంద్రాలు ప్రారంభం

నర్సంపేటరూరల్/ వర్ధన్నపేట/నల్లబెల్లి/ సంగెం, మార్చి 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు, సవరణ కోసం సోమవారం ప్రజాపాలన సేవా కేంద్రాలను ప్రారంభించారు. నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. వర్ధన్నపేటలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, నల్లబెల్లిలో ఎంపీడీవో నర్సింహమూర్తి, సంగెంలో ఎంపీపీ కందకట్ల కళావతి, గీసుగొండలో ఎంపీడీవో కృష్ణవేణి ప్రారంభించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **PULI AMITHA** (New Name), previously called **PITTALA AMITHA** (Old Name), R/o. 2-10-678/2, Teachers Colony, Phase-I, Hanamkonda Mandal, Hanumakonda District - 506001, T.S., India. solemnly declare

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ప్రజావాణిలకు దరఖాస్తుల వెల్లువ

- **వరంగల్ జిల్లాలో 148, హనుమకొండలో 207 వినతులు**
- **స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

ఖిలావరంగల్ : వరంగల్ కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

హనుమకొండ : విజ్ఞప్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

ఖిలావరంగల్, మార్చి 4 : వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 148 దరఖాస్తులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్వీకరించారు. ఇందులో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 114 మంది దరఖాస్తు చేసుకున్నారు. సంగెం మండలం కుంటపల్లికి చెందిన మానసి, శారీరక దివ్యాంగురాలైన ఎరుకల రజిత తమకు పింఛన్ ఇవ్వడం లేదని కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఫిర్యాదు అందించింది. రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన సత్తయ్య తన వ్యవసాయ భూమికి పక్కనే ఎంపీటీసీ బోరు వేసుకోవడం వల్ల సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాల్టా చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. సంగెం మండలం కోట వెంకటాపురంలో నిజాం ఏలుబడిలో ఖాస్రా పహణిలో తమ తాతలకు పట్టా చేసి ఇచ్చారని, ప్రస్తుతం ఆ భూమి కొందరు తమ స్వాధీనంలోకి తీసుకున్నట్లు దరఖాస్తు చేసుకున్నారు. తన భర్త అహ్మద్ అలీ మృతి చెందాడని, ఆయన స్థానంలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని అక్తర్‌బీ దరఖాస్తు చేసుకుంది. గ్రీవెన్స్‌లో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, అధికారులు పాల్గొన్నారు.

హనుమకొండ కలెక్టరేట్‌లో..

హనుమకొండ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు ప్రజలు భారీగా తరలివచ్చారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీఆర్‌వో గణేశ్ విజ్ఞప్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 207 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి 147 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టరేట్‌కు సంబంధించి 19, ఆర్డీవోలకు సంబంధించి ఆరు, తహసీల్దార్లకు సంబంధించి 122, జీడబ్ల్యూఎంసీవి 9, డీఎంహెచ్‌వోవి 8, పోలీస్ కమిషనరేట్‌వి 6, కుడా ఆఫీసువి 5, విద్యాశాఖవి 4 దరఖాస్తులు ఉన్నాయి. కాగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నీల రవీందర్, మాస్ సావిత్రి పాల్గొన్నారు.

బల్దియా గ్రీవెన్స్‌లో..

వరంగల్ : కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు బల్దియా గ్రీవెన్స్‌లో అధికారులకు విన్నవించారు. బల్దియా గ్రీవెన్స్‌లో అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రీవెన్స్‌లో మొత్తం 76 వినతులు వచ్చాయి. టౌన్ ప్లానింగ్ విభాగానికి 40, ఇంజినీరింగ్ విభాగం 16, ప్రజారోగ్య విభాగం 6, పన్నుల విభాగం 14 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణారావు, సిటీ ప్లానర్ వెంకన్న, సీఎంహెచ్‌వో రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, హెచ్‌వో రమేశ్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట, మార్చి 4 : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నాగరాజుకు రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రాయపర్తి, మార్చి 4: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని స్వర్ణభారతి మండల సమాఖ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని లబ్ధిదారులకు కిసాన్ సమృద్ధి యోజన, కల్యాణలక్ష్మి, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్, ఏపీడీ రేణుక, అనిత, భవాని, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడు సదాశివ్‌కు సన్మానం

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : ప్రముఖ కళాకారుడు శ్రీరాంపల్లి సదాశివ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. వరంగల్‌కు చెందిన సదాశివ్ 30 ఏళ్లుగా దేశ విదేశాల్లో ప్రదర్శనలిచ్చారు. తెలుగు ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ పొందారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆయనను సీఎం రేవంత్‌రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, పొంగులేటి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అభినందించారు.

హరిత, నీలి విప్లవాల అనుసంధానంతో అభివృద్ధి సాధ్యం

వరంగల్ చౌరస్తా, మార్చి 4 : పంచభూతాలతో ఏర్పడిన ప్రకృతిని ఆసరాగా చేసుకున్న హరిత, నీలి విప్లవాలను అనుసంధానించి మరింత అభివృద్ధి సాధించొచ్చని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్ అన్నారు. కేఎంసీలోని ఎన్నారై భవన్‌లో సోమవారం ఉద్యాన విశ్వవిద్యాలయం, జస్ట్ అగ్రికల్చర్ విద్యాసంస్థలు, ఎస్ఆర్ యూనివర్సిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 6వ ఇంటర్నేషనల్ ఇన్నోవేషన్స్ అండ్ టెక్నాలజికల్ అడ్వాన్సెస్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్(హిటాస 2024) కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటల ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సామిరెడ్డి, ఎస్ఆర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ అర్చనారెడ్డి, స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ భూపాల్‌రాజ్, డాక్టర్ బీపీఎస్ బద్వాల్, జస్ట్ అగ్రికల్చర్ విద్యా సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ సుశీల హుడ పాల్గొన్నారు.

డీఈవో తీరుపై అదనపు కలెక్టర్ అసహనం

నల్లబెల్లి, మార్చి 4 : మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు పదో తరగతి పరీక్ష కేంద్రం అనుమతి నిరాకరణపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సర్కార్ రూ.16 లక్షలతో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసినా టెన్త్ ఎగ్జామ్ సెంటర్‌కు అనుమతి ఇవ్వలేదు. దీనిపై 'అన్ని హంగులు ఉన్నా.. పరీక్ష కేంద్రానికి పనికిరాదట' శీర్షికన నమస్తేతెలంగాణలో కథనం ప్రచురితమైంది. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుడు భట్టు సాంబయ్య, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ ఆధ్వర్యంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో డీఈవో తీరుపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ పాఠశాలలో 14 ఏళ్లుగా సెంటర్ నిర్వహిస్తున్నా ఈ సారి అనుమతి ఎందుకు నిరాకరించారని ప్రశ్నించారు. దీంతో డీఈవో తీరుపై సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇప్పటికే హాల్‌టికెట్లు జారీ అయినందున మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

నిట్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : వరంగల్ నిట్‌లో అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఐసీఏఎం)పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ రామ్మూర్తి మాట్లాడుతూ.. అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమాజానికి ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఇండోర్‌లోని రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, లేజర్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ లేబొరేటరీ హెడ్ డాక్టర్ సీపీ పాల్, ఎన్‌సీఏఎమ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్‌ప్రీత్ సిద్ధూ, తెలంగాణ ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ రమాదేవి, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

మరో అధికారి మెడకు ఫోర్జరీ కేసు?

వరంగల్, మార్చి 4 : బల్దియాలో సంచలనం రేపిన ఫోర్జరీ సంతకాలతో ప్రజా సొమ్మును కాజేసిన కేసు మళ్లీ తెరపైకి వస్తోంది. అప్పటి గ్రేటర్ కమిషనర్ పమేలా సత్పతి సంతకాలను ఫోర్జరీ చేసి సుమారు మూడున్నర కోట్లు కాజేసిన కమిషనర్ సీసీ అన్వేష్ కేసు మరో అధికారి మెడకు చుట్టుకోబోతోంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు అన్వేష్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఉమాకాంత్, ఎగ్జామినర్ అక్కౌంట్స్ సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్ సతీశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. అయితే ఫోర్జరీ సంతకాల కేసులో బిల్లులు మంజూరు చేసే సెక్షన్ ఉన్నతాధికారి హస్తం ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సదరు అధికారి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అనారోగ్య కారణాలు చూపుతూ 15 రోజుల పాటు సెలవుల్లో వెళ్లి బెయిల్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు చర్చ సాగుతోంది.

వన్యప్రాణులను వేటాడితే జైలుశిక్ష

శాయంపేట, మార్చి 4 : వన్య ప్రాణులను వేటాడితే జైలుశిక్ష తప్పదని యూఎఫ్ఈపీ అధ్యక్షుడు, అటవీశాఖ రిటైర్డ్ అధికారి పురుషోత్తం అన్నారు. ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా మండలంలోని మాందారిపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, పత్తిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రామ పంచాయతీలో పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణకు గ్రీన్ క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రవిబాబు, నాగేశ్వర్‌రావు, వైల్డ్‌లైఫ్ సొసైటీ అధ్యక్షుడు శ్యాంసుందర్, సునీల్ పాల్గొన్నారు.

నేడు అయోధ్యకు ఆస్తా ప్రత్యేక రైలు

కాజీపేట, మార్చి 4 : అయోధ్య బాల రాముడి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం కాజీపేట నుంచి మంగళవారం ఆస్తా ప్రత్యేక రైలును నడిపిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలు సాయంత్రం 6:20 గంటలకు కాజీపేట నుంచి అయోధ్యకు బయలు దేరనుంది.

కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు

వరంగల్, మార్చి 4 : ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట నియోజవర్గానికి చెందిన 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షీభారాణి, 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన, 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ ముగ్గురు కార్పొరేటర్లకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తూర్పు నియోజకవర్గానికి చెందిన 10 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు మంగళవారం కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ కార్పొరేటర్లు హైదారాబాద్‌లో మకాం వేశారు.

స్కూల్ పిల్లలకు తప్పిన ప్రమాదం

చెన్నారావుపేట, మార్చి 4 : స్కూల్ బస్సు రోడ్డు పక్కనున్న గుంతలోకి దూసుకెళ్లిన ఘటన మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... తిమ్మరాయిన్‌పహాడ్‌కు చెందిన సెయింట్ థెరిస్సా స్కూల్ బస్సులో సాయంత్రం జల్లి, బాపునగర్, అమీనాబాద్‌కు చెందిన 50 మంది పిల్లలను తీసుకొని వెళ్తున్నది. జల్లి క్రాస్ వద్దకు చేరుకోగానే స్టీరింగ్ రాడ్ విరగడంతో బస్సు ఒక్కసారిగా రోడ్డు పక్కనే ఉన్న గుంతలోకి దూసుకెళ్లింది. విద్యార్థులందరూ క్షేమంగా బయటపడడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

బైకును ఢీకొన్న కారు

మడికొండ, మార్చి 4 : మడికొండ శివారు రింగ్ రోడ్డుపై సోమవారం బైకును కారు ఢీకొంది. ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన కర్ణకంటి రాజు మరో వ్యక్తితో కలిసి బైక్‌పై రాంపూర్ నుంచి హనుమకొండ వెళ్తున్నాడు. వెనుక నుంచి వస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టింది. రాజు తలకు తీవ్రగాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. ఘటనా స్థలాన్ని మడికొండ సీఐ ప్రతాప్ పరిశీలించారు.

ఒకరికి తీవ్ర గాయాలు..

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గూడెప్పాడ్ శివారులో జరిగింది. నీరుకుళ్లకు చెందిన సూరం నర్సింగరావు బైక్‌పై హనుమకొండ వెళ్తున్నాడు. గూడెప్పాడ్ శివారులో జాతీయ రహదారికి పక్కన నిలిపిన కారును వెనుక నుంచి ఢీకొట్టగా, నర్సింగరావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని దవాఖానకు తరలించారు.

గుడుంబా విక్రేతల అరెస్ట్

ఆత్మకూరు, మార్చి 4 : పెద్దాపురం గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ సంతోష్ తెలిపారు. అక్రమంగా నిల్వ చేసిన 56 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని విక్రేతలు వేల్పుల గణేశ్, భూక్యా రామును అరెస్ట్ చేసి కోర్టుకు తీసుకెళ్లగా, 18 రోజుల రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. అలాగే, మండలంలోని గుడుంబా విక్రేతలను స్టేషన్‌కు పిలిపించి సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై రాజేశ్‌రెడ్డి, సిబ్బంది రాజ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఏజెన్సీ గ్రామాల్లో కూంబింగ్ ఆపాలి'

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అక్రమ అరెస్టులు, కుట్ర కేసులు, పోలీసు కూంబింగ్‌లు అవుతున్నాయని, రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పోలీసు పాలనేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్న(కుర్సం వజ్జయ్య), రాష్ట్ర నాయకులు గోపన్న(ధనసరి సమ్మయ్య), జిల్లా నాయకులు పుల్లన్న(సంగపొంగు ముత్తయ్య), ఎస్‌కే మదార్, కలకొండ సురేశ్‌ను పోలీసులు అరెస్టు చేసిన తీరు, వారితో పాటు మొత్తం 24 మందిపై మోపిన కుట్ర కేసును పరిశీలిస్తే రేవంత్‌రెడ్డిది నియంతృత్వ పాలనేనని అర్థమవుతుందన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

దామెర, మార్చి 4 : శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఐపీఎస్ శిక్షణ అధికారి శుభం నాగరాలె అన్నారు. సోమవారం దామెర పోలీస్‌స్టేషన్‌లో పన్నెండు వారాల శిక్షణ కోసం ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయనకు పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్ స్టేషన్ అభినందనలు తెలిపారు.


నీటితో నిండిన చేన్ల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం
నీట మునిగిన 50 ఎకరాలు.. రైతుల ఆందోళన

రాయపర్తి, మార్చి 4 : రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది. మండలకేంద్రం శివారు కొండూరు రోడ్డులో ఉన్న పెద్ద వాగు నీటి ఉధృతి కారణంగా పంట భూములను కోల్పోతున్నామని రాయపర్తికి చెందిన రైతులు చెవ్వు సతీశ్‌కుమార్, కసిరబోయిన సంపత్‌యాదవ్, ఉడుత రాజు, పురం అనిల్‌కుమార్, పెద్దగోని మల్లేశ్ గౌడ్, జాటోత్ అనిల్‌కుమార్, నేతావత్ వెంకటేశ్‌నాయక్, మచ్చ యాకయ్య, నాగుల సాయిమల్లు వాపోతున్నారు. ఈ మేరకు సోమవారం వారు చెరువును తలపిస్తున్న వ్యవసాయ భూముల్లో నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రుని చెరువులో చేపలు పట్టేందుకు కాంట్రాక్ట్ జేసీబీలతో మత్తడిని ధ్వంసం చేయడంతో నీరంతా వ్యవసాయ భూముల మీదుగా నిత్యం ప్రవహిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సేవలు విలువైనవి
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

న్యూశాయంపేట, మార్చి 4 : గ్రామీణ తపాలా ఉద్యోగులు అత్యంత విలువైన సేవలు అందిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం 12వ మహాసభలు ముగిశాయి. ఫాతిమానగర్‌లోని బాలవికాసలో సోమవారం ప్రతినిధుల సమావేశం నిర్వహించి అనేక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ తపాలా ఉద్యోగులకు వైద్య సదుపాయం, ప్రమాదబీమా, ఇంక్రిమెంట్లు, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వారిని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, డిమాండ్లను తీర్చాలని కోరారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

'తాగునీటి సౌకర్యం కల్పించాలి'

నర్సంపేట, మార్చి 4 : వేసవిలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం బడ్జెట్ సమావేశాన్ని చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ అధ్యక్షతన నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పారిశుధ్య సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక సంఘం 2024-25కు సంబంధించి ఆదాయం రూ.53,75,02,000, వ్యయం రూ.53,75,14,000గా అంచనా వేశారు. లక్షల రూపాయల మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. కమిషనర్ శ్రీనివాస్, సభ్యులు రాయిడి కీర్తిరెడ్డి, మహ్మద్ పాషా, ఎలకంటి విజయకుమార్, ఓర్సు అంజలి, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మి, ములకల వినోద, వేముల సాంబయ్యగౌడ్, దార్ల రమాదేవి పాల్గొన్నారు.

'పరకాల' బడ్జెట్ రూ.39.31కోట్లు

పరకాల, మార్చి 4 : పరకాల మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్‌ను పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ భవనంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా హాజరయ్యారు. రూ.39.31కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. పన్నులు ద్వారా రూ.2.80కోట్లు, అద్దె ద్వారా 1.4కోట్లు, పట్టణ ప్రణాళికా విభాగం ద్వారా 1.93కోట్లు, ఇంజినీరింగ్ విభాగం ద్వారా 49.3లక్షలు, నాన్ ప్లాన్ గ్రాంట్స్ ద్వారా 2.31కోట్లు, ప్లాన్ గ్రాంట్స్ ద్వారా 1.1కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా 27.91కోట్లు రాగా, 2024-25కు ప్రారంభ నిల్వ రూ.1.12కోట్లుగా ఆదాయం అంచనా వేశారు. మొత్తం వ్యయాన్ని రూ.38.79కోట్లుగా అంచనా వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, ఏఈ వంశీకృష్ణ, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, దేవునూరి రమ్యకృష్ణ, గొర్రె స్రవంతి, అడప రాము, పూర్ణాచారి, శనిగరపు రజిని, చందుపట్ల సుజాత, ఆర్‌పీ జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్‌సిటీ బోర్డు ఆమోదం
వర్చువల్ మీటింగ్‌లో పాల్గొన్న మేయర్

వరంగల్, మార్చి 4 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 13 అభివృద్ధి పనుల కొనసాగింపునకు బోర్డు అనుమతులు మంజూరు చేసింది. సోమవారం వర్చువల్ విధానంలో నిర్వహించిన 26వ స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశంలో ఎంయూఏడీ సెక్రటరీ దాన కిశోర్, సీడీఎంఏ దివ్య దేవరాజన్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇన్‌చార్జి కమిషనర్ ప్రావీణ్య, జనగామ కలెక్టర్ షేక్ రిజ్వానా బాషా, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. బయోమైనింగ్, స్మార్ట్‌సిటీ ఫేజ్-1,2 పనులు, నాలాల పునరుద్ధరణ, రిటైనింగ్ వాల్స్, దసరా రోడ్డు, గవిచర్ల క్రాస్ జంక్షన్ వరకు రోడ్డు, వడ్డేపల్లి, భద్రకాళీ బండ్, ఐసీసీసీ తదితర అంశాలపై అధికారులు వివరించారు. 12 అదనపు అభివృద్ధి పనుల కొనసాగింపునకు స్మార్ట్‌సిటీ అంగీకరించిందని ప్రావీణ్య తెలిపారు. కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ భీమ్‌రావు, శ్రీనివాసరావు, స్మార్ట్‌సిటీ పీఎంసీ ఆనంద్ వోలేటి పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులతో అనుబంధం మరింత బలోపేతం
దసరా లక్కీడ్రాలో ఆర్ఎం శ్రీలత


లక్కీడ్రా తీస్తున్న మహిళ

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : ఆర్టీసీ, ప్రయాణికులకు మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేసామని వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీలత అన్నారు. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 18 నుంచి 30వ తేదీ వరకు బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికుల లక్కీడ్రా సోమవారం హనుమకొండ బస్‌స్టేషన్‌లో తీశారు. విజయలక్ష్మి, శ్యామల, జయ, సోనియా, అస్మిక, రాజు, మార్కండేయ, వెంకన్న, అనిల్, శ్రీనివాస్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ తరఫున ప్రయాణికులకు ఈ లక్కీ డ్రా చిరు కానుక అని, ప్రయాణికులందరు మళ్లీ మళ్లీ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. విజేతలకు ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, వరంగల్-1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఆలయాల్లో ఏర్పాట్లు

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : మహాశివరాత్రికి ఆలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ట్రైనీ ఐపీఎస్ శుభంప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ సతీశ్, ఆర్అండ్‌బీ ఏఈ ఉదయ్, హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి, కేంద్ర పురావస్తు శాఖ డీఈ చంద్రకాంత్, ఆలయ ఈవో వెంకటయ్యతో కలిసి సోమవారం పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు. 30 గంటలపాటు ధర్మ దర్శనం ఉంటుందని ఈవో వెంకటయ్య చెప్పారు. పురావస్తుశాఖ సూపరింటెండెంట్ స్మిత ఎస్ కుమార్, జిల్లా అధికారి మల్లేశం, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, కోఆర్డినేటర్ నిరంజన్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ధర్మసాగర్/మడికొండ : ముప్పారం గ్రామంలోని ముఖ్యానాథ స్వామి దేవాలయంలోని ఉత్సవాల వాల్ పోస్టర్లను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం హనుమకొండలోని తన స్వగృహంలో ఆవిష్కరించారు. దేవాలయం పునఃనిర్మాణ వ్యవస్థాపక కమిటీ చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బూర రమేశ్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు దారపు రాములు ఉన్నారు. కాగా, సీఐ మహేందర్‌ను కలిసి దేవాలయం వద్ద బందోబస్తు కల్పించాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. అలాగే, మెట్టుగుట్టపై జరిగే మహా శివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పీసీసీ మెంబర్ మారినేని వెంకటేశ్వర్‌రావు, ఎల్‌ఐసీ ప్రభాకర్, బైరి లింగమూర్తి, కుర్ల మోహన్, పల్లపు అర్జున్ పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

కాశీబుగ్గ : కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శివరాత్రి మహోత్సవాలను ప్రారంభించారు. వరంగల్ ట్రాఫిక్ సీఐ శ్రీధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ధ్వజారోహన నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుండేటి కృష్ణమూర్తి, శ్రీరాముల పెద్దన్న, మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, ముచ్చర్ల ప్రభాకారాచారి, వలుపదాసు గోపి, కోమటి కిశోర్, పాశికంటి రమేశ్, దూపం సంపత్, పరమేశ్వర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ధర్మసాగర్ : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి